విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, ఏప్రిల్ 2025

అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సచిన్ రహర్

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా సచిన్ రహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరంఆయన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.విను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అనంతరం నూతన అసిస్టెంట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మను కలిసి పూల మొక్క అందజేశారు. రాజస్థాన్‌కు చెందిన సచిన్ రహర్ 2024 ఐ.ఏ.ఎస్ బ్యాచ్‌కు చెందినవారు.

వేసవి విజ్ఞాన శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న తాడిపత్రి శాఖా గ్రంథాలయంలో వేసవికాలం సందర్భంగా గ్రంథాలయాధికారి బి.రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు విజ్ఞాన శిక్షణ శిబిరాలు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రిసోర్స్ పర్సన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి.ఆదినారాయణ స్వామి పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.వీరారెడ్డి రిటైర్డ్ సైన్స్ అసిస్టెంట్ బి.వెంకట్రామయ్య హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలను పరిచయం చేయడం, గ్రంథాలయాల ప్రాముఖ్యత తెలియజేసేందుకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ప్రారంభించామని వెల్లడించారు. ఈ విజ్ఞాన శిబిరాలు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తారు. గ్రంథాలయంలోని కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురా ణాలు, చరిత్ర అనేక రకములైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

9 నుంచి పెన్నాహోబిలం బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఆలయ ఆవరణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు విడుదల చేశారు. మే 9 నుంచి 20వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. రథోత్సవం మే 17న , మే 9 వ తేదీన శ్రీవారి ఉత్సవమూర్తులను ఆమిద్యాల గ్రామం నుంచి పెన్నోహోబిలం తీసుకురావడం జరుగుతుందని, 10న ప్రాకారోత్సవం 11న ఉదయం సింహ వాహనోత్సవం సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం 12న గోవాహనోత్సవం, శేష వాహనోత్సవం 13న హంస వాహనోత్సవం, 14న హనుమంతు వాహనోత్సవం, 15న గరుడ వాహనోత్సవం రాత్రి స్వామివార్ల కళ్యాణోత్సవం 16న సూర్య ప్రభ వాహనోత్సవం, మరియు ఐరావతి వాహనోత్సవం 17న బ్రహ్మ రథోత్సవం, 18న అశ్వ వాహనం, 19న ధ్వజ అవరోహణం, శయనోత్సవం, 20న ఉత్సవ విగ్రహాలు పెన్నోబిలం నుంచి ఆమిద్యాల గ్రామానికి వెళ్లే కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ఆర్‌డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్ పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-యాడికి : ఆర్‌డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్ పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలుగుదేశం జనసేన, నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. టీడీపీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాట్లాడుతూ 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నె ఫెర్రర్ దంపతులచే ఆ.ర్డి.టి.సంస్థ జిల్లాలో స్థాపించబడినదని గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలించడానికి ఈ సంస్థ ఎంతగానో కృషి చేసిందని విద్య, వైద్యం, పేదలకు ఉచిత ఇళ్ల నిర్మాణం, ఆ.ర్డి.టి సంస్థ జిల్లాలోని బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ క్రాసింగ్‌లలో ఆసుపత్రుల ద్వారా పేదలకు వైద్యసేవలు అందించడంతో పాటు పల్లెల్లో నిరక్షరాస్యులకు విద్యా బోధన కార్యక్రమాలను, నిర్వహించి ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. అలాంటి సంస్థ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నందున దానిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, తిరంపురం నీలకంఠ, నాగమునిరెడ్డి, తాంద్రవిక్రమ్, బద్దెలరాముడు, తెలుగు యువత నాయకుడు కోదూరు నీలకంఠ రెడ్డి సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు,, హాజీ పీరా, మహమ్మద్ రఫీ, టీ. వెంకటేష్, ఓబన్న, పప్పు వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

టీనేజ్ గర్భధారణ నివారిద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ: బాల్య వివాహాలు టీనేజ్ గర్భధారణ రాకుండా నివారించాల్సిన అవసరం ఉందని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్‌సిడి, సిడి ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన సర్వే వేగవంతంగా చేయా లన్నారు. కిల్కారి మొబైల్ హెల్త్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ వినియోగించుకొనేలా గర్భిణీ స్త్రీల ఫోన్‌లో కిల్కారి నెంబర్ నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగరంగయ్య, షఫీ, శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ జ్ఞాన సంపదని పెంపొందించుకోండి..

విశాలాంధ్ర-కణేకల్లు : గ్రంథాలయాలకు వచ్చి జ్ఞానాన్ని పెంచుకోవాలని.. జ్ఞానానికి చిరునామా గ్రంథాలయాలే అని గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి తెలిపారు. కనేకల్ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 తేదీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సోమవారం వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. సరస్వతి దేవిపూజ నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకంపై బాల దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించాలన్నారు. రిసోర్స్ పర్సన్ నవీన్ చే స్పోకెన్ ఇంగ్లీష్ సృజనాత్మక పెంపొందించేలా డ్రాయింగ్, చెస్, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి మాట్లాడుతూ ప్రతిరోజు కనేకల్లు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

పేదలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి

విశాలాంధ్ర-పామిడి : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పెద్దవడుగురు సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యు లు రహీం మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు ఇంటి స్థలం ఇస్తున్న సమయంలోనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యతిరేకించి, గ్రామాల్లో 3 సెంటు ఇళ్ల స్థలం ఇవ్వాలని గొంతు ఎత్తిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. నేడు రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సిపిఐ పార్టీ కోరింది న్యాయమైన కోరిక అని గ్రహించి గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలము పేదలకు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలకు తగ్గకుండా ఇంటి రుణం ఇవ్వాలని, పామిడిలో 1344 టిడ్కో నిర్మాణం చేపట్టారని, టీడీపీ ప్రభుత్వంలో ఆ టిడ్కో ఇల్లుకు మౌళిక వసతులు కల్పించి లిఫ్టులు కూడా ఏర్పాటు చేయాలని నాసిరకంతో నిర్మాణం చేశారు. కాబట్టి టిట్కో నిర్మాణం ఇల్లు వద్దన్నవారికి, మూడు సెంట్లు ఇల్లు స్థలం ఇవ్వాలని చాలామంది లబ్ధిదారులు కోరుతున్నారన్నారు. 15 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఆ రేషన్ కార్డులో నుంచి పెళ్లిళ్లు చేసుకుని వేరే కుటుంబాలు ఏర్పడ్డారని, వారికి ఇంటి స్థలం అనర్హులుగా చూపుతున్నదన్నారు. వీటిని సరిచేసి ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ధర్నా ప్రాంతానికి డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీ కాత్ రెడ్డి వచ్చి త్వరలోనే అర్హులకు ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇవ్వబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నియోజకవర్గ నాయకురాలు సారాభి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓంకార్, సిపిఐ శాఖా కార్యదర్శులు చౌడప్ప, రాముడు, గఫూరు ,ఇమాము, నాగయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఆర్‌డీటీ సంస్థకు రిజిస్ట్రేషన్ పునరుద్ధరించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్పయాదవ్

విశాలాంధ్ర-శింగనమల : ఆర్‌డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను తక్షణమే కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో శింగనమల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ మండల కార్యదర్శి మధు యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ స్పెయిన్ దేశంలో పుట్టి ఆర్మీలో సైనికునిగా పనిచేసే ఫెర్రర్ తెలుగు గడ్డపై కాలమోపి అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతమని గుర్తించి విద్య, వైద్యం, వ్యవసాయం, త్రాగునీరు, కోసం నిరంతరం శ్రమించి ప్రభుత్వం కంటే మిన్నగా పేదలకు అండదండగా నిలిచిన మహోన్నతుడని కొనియాడారు. జిల్లాలో 8112 స్వయం సహాయక మహిళా సంఘాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారన్నారు, జిల్లా వ్యాప్తంగా 1433 విద్యాలయాలు నిర్మించి పేద విద్యార్థులకు విద్యనందించాదన్నారు. కన్న తల్లి లాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయడం సమంజసం కాదని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్య దర్శులు, చేనేత మధు, చికెన్‌భాష, రైతు సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులు బయన్న చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి, సిపిఐ నాయకులు నారప్ప, రామసుబ్బారెడ్డి, నాగబయన్న, ప్రభాకర, నారా యణస్వామి, జయరాం నాయక్, సూర్యనారాయణ, విజయ్, రామాంజనేయులు, ఆదెన్న, చిదంబరప్ప, రమణయ్య పాల్గొన్నారు.

ఆలూరు కాంగ్రెస్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ హత్యపై పలు అనుమానాలు

2006లో వైకుంఠం శ్రీరాములు, శకుంతలమ్మ దంపతుల దారుణ హత్య ఈ కేసులో లక్ష్మీనారాయణ, గోవిందులు ప్రధాన నిందితులు

విశాలాంధ్ర-గుంతకల్లు: కర్నూలు జిల్లాలో మరోసారి పాత కక్షలు కారణంగా ఫ్యాక్షన్ భూతం విషం చిందింది.. 19 ఏళ్ల క్రితం జరిగిన వైకుంఠ దంపతుల జంట హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆదివారం గుంతకల్ శివారులోని చిప్పగిరి బ్రిడ్జి వద్ద ప్రత్యర్థులు ప్రణాళిక ప్రకారంగా హత్య చేశారు. గుంతకల్ నుండి చిప్పగిరికి సొంత ఇన్నోవా వాహనంలో కుమారుడు శ్రీధర్ సోదరుడు గోవిందులతో కలిసి వెళుతుండగా ప్రత్యర్థులు ప్రణాళిక ప్రకారంగా టిప్పర్‌తో గుద్ది ఆపై కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా చంపారు. డ్రైవర్ గా ఉన్న తనయుడు సోదరుడు ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు అయితే తమ్ముడు గోవిందు కూడా వైకుంఠం దంపతుల జంట హత్య కేసులో ప్రధాన నిందితుడే. స్థానికేతరుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ 20 ఏళ్ల క్రితం వైకుంఠం కుటుంబం సమేతంగా ఉన్నవారే వారి సహాయ సహకారంతో అదే సమయంలోనే ఎంపీటీసీగా వారి తరఫున నిలబడి రాజకీయ ఆరంగేట్రం చేశారు. అయితే పలు కారణాల వల్ల వారి కుటుంబానికి దూరమైన లక్ష్మీనారాయణ మాజీ మంత్రి మారెప్ప వర్గంలో చేరి వైకుంఠం కుటుంబానికి దూరమయ్యారు అయితే 2006 నవంబర్ 18 జరిగిన వైకుంఠ శ్రీరాములు, శకుంతల దంపతుల హత్య కేసులో లక్ష్మీనారాయణ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. సోదరుడు గోవిందు కూడా నిందితుడే. అప్పటినుండి వైకుంఠం కుటుంబంతో వైరుధ్యం నెలకొంది ఇదే తరహాలో లక్ష్మీనారాయణ చంపాలని వైకుంఠం కుటుంబం పలుసార్లు ప్రయత్నించినట్లు తెలుస్తుంది 2014లో కూడా మూడుసార్లు దాడి చేయగా అదృష్టం కొద్దీ బయట పడ్డారు. గుంతకల్‌లో కొంతకాలంగా ఎమ్మార్పీఎస్ ఆఫీసును ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం హత్యకు గురయ్యారు.

ట్రాఫిక్ మెరుగుదలకు సమన్వయంతో పని చేయండి : ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: అనంతపురం నగరంలో ట్రాఫిక్ మెరుగుదలకు అంకితబావం, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీస్ కన్వెన్సన్ హాలులో ట్రాఫిక్ , నగర పోలీసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. క్లాక్ టవర్, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, తాడిపత్రి బస్టాండు, పాతవూరు, గాంధీబజార్, ఎన్టీఆర్ సర్కిల్, చంద్ర హాస్పిటల్ సర్కిల్, రుద్రం పేట సర్కిల్, బళ్లారి బైపాస్ కూడలి, జాతీయ రహదారిపైకి కలిసే సర్వీసు రోడ్లు, ప్రధాన రహదారులపై కొనసాగుతోన్న వాహనాల రాకపోకలను, సిగ్నల్స్ సమీక్షించారు. డ్రంకన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. దీంతో ముగ్గురు పోలీసులు వేర్వేరుగా వారు వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే పరిష్కారం చూపారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐలు వెంకటేష్ నాయక్, కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతి లాల్, ట్రాఫిక్ ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు వేసవి ఉపకరణలు : మండుటెండలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా సురక్షిత ఉపకరణలు దోహదం చేస్తాయని ఎస్పి జగదీష్ అన్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ ట్రాఫిక్ పోలీసులకు వేసవి ఉపకరణాల వితరణ పోలీస్ శాఖ నిర్వహించింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ఎండ వేడిమికి తట్టుకునేలా సిబ్బందికి వేసవి సురక్షిత ఉపకరణలు అందజేయడానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులకు ఉద్యోగం తో పాటు ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాస రావు, కిమ్స్ సవీర ఆసుపత్రి నిర్వాహకులు సురేంద్రరెడ్డి, జోస్ అలుక్కస్ మేనేజర్ అజిష్ మీనన్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ మేనేజర్ రాజేష్, సి.ఐ లు వెంకటేష్ నాయక్, కనుమూరి సాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ పాల్గొన్నారు.

కల్యాణదుర్గం సబ్ రిజిస్టర్ అవినీతిపై విచారణ జరపాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ నారాయణస్వామి అవినీతి అక్రమాలపై శాఖపరమైన విచారణ జరిపించి తక్షణం సస్పెండ్ చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా పత్రికల్లో సోషల్ మీడియాలో సబ్ రిజిస్టర్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పెద్దలు జోక్యం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్న భూములపై లబ్ధిదారులకు భయాందోళన కలిగించి లక్షల రూపాయలు అనధికారికంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రిజిస్టర్ నారాయణస్వామిపై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒక్కో డాక్యుమెంట్ కి ఒక్కో రేటు విధిస్తూ కొందరు దళారులను అడ్డుపెట్టుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. బడా బాబుల కోసం పనిచేస్తున్నారా ? ,విసామాన్య ప్రజల కోసం పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బు ఎక్కడికి వెళుతుందని ఉన్నతాధికారులకు కమిషన్లు పంపుతున్నారా అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని సదరు సబ్ రిజిస్టార్ పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, అంతవరకూ సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆర్కే రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి సబ్ రిజిస్టర్ సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ మరియు నియోజకవర్గ కమాండ్ కంట్రోల్ రూమ్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో కలెక్టర్ సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు సంబంధించి అధికారుల వారీగా ఎంతమందికి వ్యక్తిగతంగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించాము, ఎంతమంది వ్యక్తిగతంగా పరిష్కరించారు అనే దానిపై ఫోటోలతో ఆధారాలు అందజేయాలన్నారు. మండల స్థాయిలో కోఆర్డినేషన్ కమిటీలను యాక్టివేట్ చేయాలన్నారు. పీజిఆర్ఎస్ సంతృప్తి స్థాయికి సంబంధించిన నివేదిక అందించాలని, పీజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్బ్యాక్ యాప్ ను మానిటర్ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలు మళ్ళీ మళ్ళీ అందిస్తున్నామని అర్జీదారులు చెప్తున్నారని, మండల, డివిజన్ స్థాయిలో అర్జీల పరిష్కారం గట్టిగా చేపట్టాలన్నారు. రిజిస్టర్ శాఖకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని పరిశీలన చేయాలన్నారు. అర్జీదారులు అడిగిన దాని ప్రకారం పరిష్కారం చేయాలని ఆదేశించారు. విఐపి సూచనలు, సీఎం పిటిషన్లు, ఎస్సీ, ఎస్టీ కమిషన్, తదితర అర్జీలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనేది తెలపాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా యువజన విభాగం సెక్రటరీగా అరవకూరు దేవా...

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం వైస్ ఎంపీపీ అరవకూరు దేవాంజి వైయస్సార్సీపి జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినట్లు వైస్ ఎంపీపీ దేవా విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ జిల్లా యువజన విభాగం సెక్రెటరీగా నన్ను ఎన్నిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డికి, వైయస్సార్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు..

క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి..

విశాలాంధ్ర- శెట్టూరు: మండల పరిధిలో యాటకల్లు గ్రామ సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాలు.. వేసవి సెలవులు కోసం యాటకల్లు ఉన్న బంధువులు నీరుగంటిగోపాల్ తండ్రి హనుమంత అమ్మమ్మ ఇంటికి గోళ్ళ గ్రామానికి చెందిన జయంతి కుమార్తె ధనంజయ (17), చాపిరి గ్రామానికి చెందిన దర్శిని కుమార్తె మల్లికార్జున (06).. వచ్చారు. సోమవారం బంధువులతో కలిసి గ్రామ సమీపంలో క్వారీ బట్టలు ఉతకానికి వెళ్లి నీటి కుంటలో పడి ప్రమాదవశాత్తు మరణించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంభూపాల్ తెలిపారు.

పురుగుల మందుతో తహసీల్దార్ ఎదుట నిరసన..

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రమేష్ తన స్థలంలో మరుగుదొడ్డి నిర్మిస్తుంటే పక్కింటి వారు అడ్డుపడుతున్నారని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకపోవడంతో సోమవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఎదుట బాధితుడు రమేష్ పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని లేకుంటే పురుగుల మందు తాగుతానని అధికారుల ముందు వాపోయారు. తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విచారించి బాధితునికి న్యాయం చేస్తామని చెప్పడంతో బాధితుడు మిన్నకుండిపోయాడు.

అనంత ఆణిముత్యాలును ప్రారంభించాలి

విశాలాంధ్ర-శెట్టూరు: అనంత ఆణిముత్యాలు కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గోనెపాటి అశోక్ కుమార్, ఆది ఆంధ్ర తిప్పేస్వామి కలెక్టర్ వినోద్‌కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2025 బి26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆర్‌డిటి సంస్థ వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆర్డిటి సెట్ పరీక్షలు అనివార్య కారణాల వల్ల రద్దు చేశారని తెలియచేస్తూ ఈ పరిస్థితుల్లో పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ లో కార్పొరేట్ విద్యను అందుకునే పరిస్థితులు లేనందువలన గతంలో పనిచేసిన కలెక్టర్ శ్రీధర్ ప్రారంభించిన "అనంత ఆణిముత్యాలు " అనే కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించి జిల్లాలోని పేద విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యను అందించే కార్పొరేట్ కాలేజీల్లో చేర్పించాలని కోరారు. కలెక్టర్ కూడా ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని, రెండు మూడు రోజులలో దీనికి సంబంధించిన విధివిధానాలను తెలియజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెన్ రాయుడు,ప్రవీణ్, బాబు, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గంలో 2005-06 సంవత్సరంలో శ్రీ వినయశ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉన్నత స్థానాల్లో విధులు నిర్వహిస్తున్న 20 మంది విద్యార్థులు సమ్మేళనంలో ఆనందంగా పాల్గొన్నారు.తమ చిన్న నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ముంబై, బెంగళూరు, రాయచూరు, తదితర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న వారంతా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులుజనార్ధన్, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, గౌరీశంకర్, వీరభద్ర, కిషోర్ కుమార్,వందన, చంద్ర వదన, నిర్మల, కళావతి, కృష్ణవేణి తదితరులను సన్మానించి వారి ఆశీస్సులు ఉపాధ్యాయులు ఆశీస్సులు అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ మీనా కుమారి, నాగరాజు దంపతులను సముచిత రీతిలో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకాలు విద్యార్థులతో ఉపాధ్యాయులతో వారు చదువుకున్న రోజులు గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జనరల్ మోటార్స్‌లో డిజైనర్‌గా పని చేస్తున్న కళ్యాణ్,ప్రసిద్ధ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పనిచేస్తున్న దేవి, శిల్ప, బండి నికిత, లోకేష్ రెడ్డి, సంతోష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి..

విశాలాంధ్ర-శింగనమల : మండల వ్యాప్తంగా ట్రాక్టర్ ఉన్న చిన్న సన్నకారు రైతులు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ట్రాక్టర్ కలిగిన చిన్న సన్నకారు రైతులకు ట్రాక్టర్ పరికరాలు రాయితీపై అందజేస్తున్నదని ట్రాక్టర్ పరికరాలు అవసరం ఉన్న చిన్న సన్నకారు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, మంగళవారం 29, ఏప్రిల్ 2025

సోలార్ పనులను అడ్డుకున్న రైతులు

పరిహారం అందించి పనులు చేపట్టాలని డిమాండ్

విశాలాంధ్ర-నంబులపూలకుంట : మండల పరిధిలోని పెడబల్లి పంచాయతీలో నిర్మితమవుతున్న 100 మెగావాట్ల సోలార్‌పవర్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన పలువురు రైతులకు నేటికీ పరిహారం అందలేదని సోమవారం సోలార్ ప్రాజెక్టు వద్ద రైతులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ చేసే సమయంలో ఎకరాకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి భూములు తీసుకున్నారని, అందులో కొందరికి పరిహారం చెల్లించినా మరికొంత మంది రైతులకు నేటికీ పరిహారం అందలేదని, తమకు పరిహారం చెల్లించిన తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సోలార్ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఉద్యోగాలు కల్పించలేదని వాపోయారు. సోలార్ ప్రాజెక్టు వలన రైతులకు, నిరుద్యోగులకు ఎటువంటి ప్రయోజనం లేదని వాపోయారు. తమ భూములకు పరిహారం చెల్లించేంత వరకు ఎటువంటి పనులు చేపట్టరాదని, అక్రమంగా పనులు చేపడితే సహించబోమని, నిర్దాక్షిణంగా పనులు ఆపేస్తామని హెచ్చరించారు. సోలార్ అధికారులు మాట్లాడుతూ సోలార్ నిర్మాణానికి 550 ఎకరాలు భూసేకరణ చేశామని,160 మంది రైతులకు గాను 110 మందికి పరిహారం చెల్లించామని తెలిపారు.

సోలార్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వొద్దు

విశాలాంధ్ర-తనకల్లు: మల్రెడ్డిపల్లి గ్రామ పొలం సర్వే నంబర్ 61 గ్రామ 63 ఇంకా పైకి ఉన్న సర్వే నంబర్లలో 250 ఎకరాల ప్రభుత్వ భూమిలో సోలార్ కంపెనీ ఏర్పాటు చేయాలని సర్వే చేస్తున్నట్లు గ్రామస్తులకు తెలియడంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ శోభా స్వర్ణమ్మకు సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తే జీవనోపాదులు కోల్పోతామని రైతులు వినతిపత్రం అందించారు పూర్వం నుండి ఈ ప్రభుత్వ భూములు దాదాపు నాలుగు పంచాయతీలకు ఉమ్మడి వనరులుగా ఉండి పశువులకు మేత కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తోందన్నారు. ఈ భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే మా జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు సోలార్ కంపెనీకి ఇచ్చే ప్రతిపాదనను విరమించుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో తనకల్లు సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతులు బాలక్రిష్ణ శంకర వెంకట్ నారాయణ మస్తాన్ రామచంద్ర శ్రీనివాస్ రెడ్డి నాగరాజు వెంకటరమణప్ప చలపతి వెంకటేశ్వర్లు కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి..

కార్మికుల రక్తంతో పుట్టింది ఎర్రజెండా

సిపిఐ కార్యదర్శి ఆర్‌జి పవిత్ర

విశాలాంధ్ర-మడకశిర : ఎంతోమంది కార్మికుల రక్తాన్ని చిందించడం ద్వారా ఎర్రజెండా ఉదయించిందని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్‌జి పవిత్ర తెలిపారు. స్థానిక పట్టణంలో సోమవారం ఆర్జీ పవిత్ర ఆధ్వర్యంలో ఏఐటియుసి తాలూకా సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ఆర్‌జి పవిత్ర,ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా నాయకుడు రమేష్ మాట్లాడుతూ మే ఒకటో తేదీన ప్రతి మండలంలోని ప్రతిచోట ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొని మేడేను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్లో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకించిన కారణంగా కార్మికులపై యాజమాన్యాలు కాల్పులు జరిపించాయని కార్మికుల రక్తంతో తడిచిన జెండానే ఈ ఎర్రజెండా అని ఉద్వేగంతో తెలియజేశారు. దీని జ్ఞాపకార్థంగానే అప్పటినుండి ప్రపంచ వ్యాప్తంగా మే 1వ తేదీన మేడే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకుడు సిద్ధగిరి సురేష్, నాగరత్నమ్మ, లక్ష్మమ్మ, అనసూయమ్మ, ముత్యాలమ్మ, అక్కమ్మ, గంగమ్మ, రత్నమ్మ, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

30న పాలీసెట్ పరీక్ష

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలో 30తేదిన ఐదు కేంద్రాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కే.రమ తెలిపారు. ప్రభుత్వ బాలికల కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల,వేమన ప్రభుత్వ బాలుర పాఠశాల,ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కాళాశాల,ఎస్ ఎం జెఎల్ డిగ్రీ కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు 11గంటల నుండి 1గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు హాజరైవారు బ్లూ పెన్ లేదా బ్లాక్ పెన్, హెచ్ బి పెన్సిల్, ఏరైజరు పాలిసెట్ 2025 హాల్ టికెట్‌తో హాజరు కావాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇతర వివరాలకు 9010222175 నెంబర్ సంప్రదించాలన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంతవరకు రిలే నిరాహార దీక్షలను ఆపమని డిపో సెక్రెటరీ కె.మధుసూదన్ తెలిపారు. మొదటిరోజు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి రమణ హాజరై మాట్లాడుతూ నిరాహార దీక్ష శిబిరంలో జోనల్ ఉపాధ్యక్షులు బిఎన్ శేఖర్, డిపో కార్యదర్శి మధుసూదన్, గ్యారేజ్ కార్యదర్శి హరికృష్ణ, శ్రీనివాసులు, మంజునాథ్, గోపాల్, అహ్మద్ నిరాహార దీక్షలో పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రత సర్కులర్ అన్ని డిపోలలో వెంటనే అమలు చేయాలని, అక్రమ సస్పెన్స్ ను రిమూవల్స్ ఆపాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన పదోన్నతులను వెంటనే నిర్వహించాలని తెలిపారు. ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీలో మాదిరిగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్సను 150 రూపాయల నుండి 400 రూపాయలకు పెంచాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమూ లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని వారు తెలిపారు. ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, డబుల్ డ్యూటీల నగదును పెంచాలని, కార్యాలయ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కోశాధికారి వైవిఆర్ రెడ్డి, గ్యారేజీ అధ్యక్షుడు కుమార్, సీనియర్ నాయకులు మాధవ, ఎంసిజి.రావు, గోపాల్ అధిక సంఖ్యలో డిపో సభ్యులు పాల్గొన్నారు.

1న జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి పోటీలకు గాను అండర్-9 కింద బాలురు బాలికలకు జిల్లా చదరంగం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చీఫ్ ఆర్బిటర్ ఆది రత్న కుమార్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ మే 1వ తేదీన పట్టణంలోని కళాజ్యోతిలో పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. పోటీలో పాల్గొనేవారు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో విజయవాడలో మే 3వ తేదీ నాలుగవ తేదీన పాల్గొనాలని తెలిపారు. ఓపెన్ అండర్-9 కేటగిరిలో ఇద్దరు, బాలికలు అండర్-9 ఇద్దరినీ ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు మే 1వ తేదీన ఉదయం 11 గంటలకు నమోదు చేసుకోవాలని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి నాగార్జున తెలిపారు. ప్రవేశ రుసుము రూ.300లు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9985896901కు 917703207 5కు గాని సంప్రదించాలని తెలిపారు.

1న ఆర్‌డీటీ ఉచిత క్రికెట్ వేసవి శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తారకరామాపురం క్రీడా మైదానంలో ఆర్డిటి స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి ఉచిత వేసవి క్రికెట్ శిబిరం నిర్వహిస్తున్నట్లు కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు గల బాల బాలికలు అర్హులని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్ నెంబర్ 9985929285 కాల్ చేసి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చు అని తెలిపారు.

30న ధర్మవరం కౌన్సిల్ సమావేశం..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఈనెల 30వ తేదీ ఉదయం 11:30 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. మొత్తం 11 అంశాలపై అజెండాను కౌన్సిల్ సమావేశంలో చదివి, ఆమోదిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే కౌన్సిల్లోనే చర్చిస్తామని చెప్పారు. పట్టణంలో నీటి సమస్య, వీధిలైట్లు సమస్యలను కూడా చర్చిస్తామని తెలిపారు. సకాలంలో కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు అందరూ హాజరు కావాలని తెలిపారు.

క్రీడాకారులకు ప్రతిరోజు అల్పాహారం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు సోమవారం నుంచి శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం అందివ్వనున్నట్లు హాకీ సత్యసాయి జిల్లాఅధ్యక్షులు బంధనాదం సూర్య ప్రకాష్, సాయిబాబా ఆలయ అధ్యక్షుడు వీరనారాయణ ,కార్యదర్శి రామలింగయ్య తెలిపారు. ప్రతిరోజు ఈ క్రీడా మైదానంలో వివిధ రకాల క్రీడలను నేర్చుకునేందుకు ఎంతో మంది క్రీడాకారులు వస్తుంటారని వారికి సాయంత్రం పూట అల్పాహారం ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడాకారులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పార్కు అధ్యక్షులు భీమిశెట్టి కృష్ణమూర్తి తో పాటు మారుతి, గౌరీ ప్రసాద్, చంద్ర, సాయి, ప్రభాకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : మళ్లీ అధికారంలోకి వస్తామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవ చేశారు. సోమవారం కదిరి పట్టణంలోని తాయి గ్రాండ్‌లో ఎన్ పి కుంట మండల టిడిపి కార్యకర్తల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిఎస్ ఆర్.ఆంజనేయులు ఉమెనైజర్ అని, నటి జత్వాని కేసులో పిఎస్ఆర్ ఆంజనేయులు పాపం పండిందన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, పెరిగిపోయిందని విచ్చలవిడిగా మద్యం, ఇసుక మట్టి వ్యాపారాలతో అవినీతి అక్రమాలకు పాల్పడి రాక్షస పాలన సాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన 20 ఏళ్ల రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నానని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలల్లో కొన్ని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను మభ్యపెడుతూ మోసం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.

ఉపాధి పనుల కింద బోరు వేయించాలి

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు : మండలంలోని ఇనగలూరు గ్రామం అంబేద్కర్ కాలనీలో స్మశాన వాటిక స్థలంలో పిచ్చి మొక్కలు శుభ్రం చేయించి ప్రభుత్వ పథకం ద్వారా బోరు వేయించాలని స్థానికులు సోమవారం తాసిల్దార్ అనంత ఆచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్‌కు కివినతిపత్రం అందించారు. సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప,సిపిఐ నాయకులు, సుధాకర రవి రామచంద్ర గంగులప్ప, మహిళా సంఘం నాయకురాలు రత్నాబాయి తదితరులు అంబేద్కర్ కాలనీవాసులు మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా స్మశాన వాటికలో బోరుబావి వేయించి పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని డిమాండ్ చేశారు.

29న సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-అమడగూరు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 29వ తేదీన మంగళవారం 10 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మునెప్ప ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ, పశు పోషణ, రోడ్లు, గృహ నిర్మాణాలు, తదితర అంశాల సమస్యల పరిష్కారాలపై సమీక్షించి అభిప్రాయాల సేకరణ అధికారులతో ముఖాముఖి చర్చ వేదిక నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని తెలియజేశారు.

నారా నాగేపల్లికి బస్సు సౌకర్యం

విశాలాంధ్ర-రొద్దం : మండల కేంద్రానికి దాదాపు 11 కిలోమీటర్ల దూరంలో నారా నాగేపల్లి గ్రామం, గత పాలకులకు ఆర్టీసీ అధికారులకుఎన్నో మార్లు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విన్నవించుకున్న ఎవరు స్పందించలేదు. బీసీ వెల్ఫేర్ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమను ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు కలిసి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, విన్నవించుకోవడంతో ఆమె వెంటనే స్పందించి నెలరోజుల లోపల మీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చి 28, ఏప్రిల్ సోమవారం మంత్రి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు మాధవ నాయుడు హిందూపూర్ డిపో ఆర్టీసీ బస్సులు గ్రామానికి ఉదయం ప్రారంభించారు గ్రామానికి బస్సు రావడంతో గ్రామస్తులు తమ అవసరాన్ని వ్యక్తం చేస్తూ మంచి సవితమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సందర్భంగా స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్,విద్యుత్ ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: గ్యాస్ ధరలు, విద్యుత్ చార్జీలు తగ్గించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ, జిల్లా రైతు సంఘం నాయకులు బి సూర్యనారాయణరెడ్డిలు సీఎస్ డిప్యూటీ తహసీల్దార్ వాణికి వినతిపత్రం అందజేశారు. సోమటవనెప్ర ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు ఒక కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రజలకు వంట గ్యాస్ ధరలు, విద్యుత్ చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని హామీలిచ్చి అధికారాన్ని చేపట్టిందని, కానీ ఇప్పుడు ఒక్కొక్కటిగా ధరలు పెంచుకుంటూ పోతూ సామాన్యుడి నడ్డి విరిచేస్తున్నదని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయని, ఒకవైపు పంట పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోతుంటే, మరో వైపు దళారీలు రైతుల నుండి కొన్న ధాన్యాలకు అమాంతం ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు.ధరల పెంపుతో కూలి చేసుకునే వారికి భారమై పేదవాడి నోట్లో మూడు పూటలా భోజనం వెళ్లడం కరువైపోతున్నదని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని చెబుతున్నారే కానీ అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. రైతులకు సున్నా వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. పెంచిన ధరలు తగ్గించి పేద ప్రజలకు భారం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, ధరలు తగ్గించకపోతే ధర్నాలు, రాస్తారోకోలు చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సాగు పత్రాలు మంజూరు చేయండి...

సాగుదారుల నిరసన

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కోగిర, షాపురం, కంబాలపల్లి, బీదనపల్లి, బొక్సంపల్లి గ్రామాలు చెందిన భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలు దళితులు గిరిజనులు బలహీన వర్గాలు చెందిన 150 మంది కోగర పొలం సర్వే నంబర్669 లో ఒక్కొక్క కుటుంబం 3 నుండి 5 ఎకరాల పొలం గత 40 సంవత్సరాలుగా ఉలవలు రాగులు జొన్నలు తదితర పంటలతో బాగు చేసుకుంటున్నారు. గత పది సంవత్సరాలు నుండి జిల్లా అధికారులకు నేను డివిజన్ అధికారులకు స్థానిక రెవెన్యూ అధికారులకు ఎన్నో మార్లు ధర్నాలు, నిరసనలతో అర్జీలు దరఖాస్తులు సమర్పించిన అధికారులు మాకు ఎలాంటి పట్టాలు మంజూరు చేయలేదు. నాలుగు నెలలు కిందట సర్వే అధికారులు సర్వే చేసి తాత్కాలిక సాగు పత్రాలు అందజేస్తామని, ఇంతవరకు అందజేయలేదు అందుకు నిరసిస్తూ ధర్నా నిరసన చేపట్టామని తహసిల్దార్ ఉదయ్ శంకర్ రాజుకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి అధికారులతో సంప్రదించి 20 రోజుల భూములు పరిశీలించి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు వారి ఇదే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిజం 27 డాక్యుమెంట్లో భాగంగా భూ పంపిణీ చేపట్టి మా మాకు అసైన్మెంట్ భూమి పట్టాలు మంజూ చేయాలని 150 మంది రాతపూర్వకంగా లేఖలను ముఖ్యమంత్రికి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పెద్దన్న, కమిటీ సభ్యులు నారాయణ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగుదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బూదిలిలో క్షుద్ర పూజలు..

పోలీసులకు ఫిర్యాదు..

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని బూదిలి గ్రామం స్మశాన వాటికలో ఆదివారం అమావాస్య సందర్భంగా కొంతమంది క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారని గోరంట్ల పోలీస్ స్టేషన్ సీఐ బోయ శేఖర్‌కి ఫిర్యాదు చేశారు, బాధితులు తెలిపిన వివరాలు.. బూదిలి గ్రామానికి చెందిన కలిముల్లా అతని కుమారుడు షేక్షావలి నాటు వైద్యం క్షుద్ర పూజలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వారితోపాటు ముస్తఫా తండ్రి పేరు కాశీంసాబ్ ఆదివారం అమావాస్య సందర్భంగా రాత్రి 11 గంటల సమయంలో చిత్రావతి నది ఒడ్డున ఉన్న సర్కారు చింతతోపు స్మశాన వాటికలో రాగి రేకుల పైన హుస్సేన్ సాబ్ కుటుంబ సభ్యులు మునీరాబాను మునావర్, ముజామిల్, ఈడిగ మురళి, కల్లుకుంట ఆంజనేయులు పేర్లు రాసి సమాధుల కింద పాతిపెట్టారన్నారు, క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న వారి జతలో వెళ్ళిన ముస్తఫా బాధితులకు వివరాలు తెలపడంతో అతనితో పాటు బాధితులు గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వేసవి శిక్షణ ప్రారంభం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించామని గ్రంధాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ల్డఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కథలు చెప్పడం, చదవడం, పుస్తకాలు చదివించడం, పుస్తకంపై సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, డాన్స్, క్విజ్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. సోమవారం ఉపాధ్యాయుడు ముత్యాలప్ప విద్యార్థులకు కథలు చెప్పడం జరిగిందని తెలిపారు. అనంతరం డాన్స్ ప్రోగ్రాం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్ పాల్గొన్నారు.

మీ విజయం మీ కృషితోనే ..

విశాలాంధ్ర-ధర్మవరం: మీ విజయం మీ కృషితోనే ఫలితం ఉంటుందని, నిజాయితీతో ప్రయత్నించండి -బ్రోకర్ల మాయలో పడవద్దు అని, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్‌బాబు తెలిపారు. మీ కలను మీరు సాకారం చేసుకోవాలని, స్వయం కృషితో ఉద్యోగం పొందాలని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో అక్రమాలకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్స్ విడుదలైన ఈ శుభ సందర్భంలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసేందుకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ తరఫున, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్‌బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నోటిఫికేషన్స్ వెలువడిన నేపథ్యంలో, కొందరు దళారులు, బ్రోకర్లు "మేము మంత్రితో మాట్లాడతాం, ఉద్యోగాలు ఇప్పిస్తాం" అంటూ డబ్బులు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. ఎవరూ కూడా వారి మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీ పరీక్షలు పూర్తిగా ట్రాన్స్పరెంటుగా, మెరిట్ ఆధారంగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. దళారీలను నమ్మకుండా స్వయంకృషితో విజయాన్ని అందుకోవాలని కోరారు. అదే విధంగా, మంత్రి కార్యాలయం పేరు చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులు, అధికారులను భ్రష్టుపట్టించే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ల్యాండ్ గ్రాబింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో ఎవరైనా మంత్రి పేరు ఉపయోగించినా, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. అవిశ్రాంతంగా ప్రజలకు సేవ చేయడం మాత్రమే మంత్రి కార్యాలయ ధ్యేయమని, డబ్బుకు ముడిపడి చేసే వ్యవహారాలకు చోటులేదని స్పష్టం చేశారు. దళారీల మాయలో పడకండి, నిజాయితీతో ప్రయత్నించి విజయాన్ని సాధించాలని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని నిరవధిక దీక్షలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : సమస్యలు పరిష్కరించాలని సిహెచ్‌ఓలు నిరవధిక దీక్షలు చేపట్టారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ఫ్లకార్డులు చేత పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిహెచ్వోలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సెంటివులు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, ఎన్ హెచ్ఓ ఉద్యోగులతో సమానంగా 23 శాతం హైక్ అమలు పరచాలని, ఆరేళ్ల రూరల్ పరిధిలో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగంలో చేరిన వారిని రెగ్యులర్ చేశారని, ఎం.ఎల్. హెచ్.పి సిహెచ్‌ఓలకు మాత్రమే అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఓపెన్ జిమ్ముకు బయటపడిన నాణ్యత లోపం

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రూ.10 లక్షలు వెచ్చించి నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్మును ఈ నెల 23వ తేదీన రాష్ట్ర మంత్రి సవితమ్మ లాంఛనంగా ప్రారంభించారు. జిమ్ నిర్వహణ ఎవరికి అప్పగించాలన్న విషయంలో సమస్య తలెత్తడంతో అలాగే వదిలేశారు. ఆకతాయి జిమ్ము గేటుకు అమర్చిన తాళం బద్దలు కొట్టే ప్రయత్నంలో గేటుకు అమర్చిన గడియ వెల్డింగ్ ఊడిపోయి నాణ్యత లోపం బయటపడింది శాప్ స్పోర్ట్ అథారిటీ డిప్యూటీ ఈఈ అన్వర్ భాష దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-అగళి : మండలంలోని మధుడి, ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 60 మంది విద్యార్థుల్లో 10 మంది 500 పైగా మార్కులతో ప్రతిభ కనబరచడంతో వారిని సోమవారం ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చందన 586, నేహారెడ్డి 581, విశ్వనాథ్ 569, ఇనగలూరు ఉన్నత పాఠశాల అమృత 569, నందుశ్రీ 564, మనోజ్ 557, దర్శిని 550, లక్ష్మీ 530, జె.విశ్వనాథ్ 522, ఐజిమురళీ మోహన్ 521 మార్కులు సాధించిన విద్యార్థులకు మోమెంట్ జ్ఞాపిక ప్రతిభ పురస్కారాలు అందజేసి శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ ఏడాది 580 పైగా మార్కులు తీసుకున్న విద్యార్థులకు రూ.5 వేలు ప్రోత్సాహకంగా ఇస్తానని ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్ ప్రకటించిన నేపథ్యంలో ఆగస్టు 15న చందన, నేహారెడ్డికి అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, స్థానిక సర్పంచ్ శివకుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ సిద్దేశ్, ఎంపీటీసీ విమల సదానందరాధ్య, మాజీ సర్పంచ్ కల్లప్ప, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య వర్కర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-కదిరి : పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారుమాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న పది మంది అవుట్ సోర్సింగ్ కార్మికులను 60 సంవత్సరాల వయస్సు పైబడిందంటూ తొలగించడం జరిగిందని రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం లేకుండా ఏళ్ల తరబడి పారిశుద్ధ్య కార్మికులుగా పని చేసిన వీరి కుటుంబాల్లోని పిల్లలకు వీరి స్థానంలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఈ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణ,తిరుపాల్, జనార్ధన్ సిఐటియు నాయకులు జగన్మోహన్, ఉదయ్, రామ్మోహన్, బాబ్జాన్ పాల్గొన్నారు.

ఆర్‌డీటీ ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి విశిష్ట కృషిచేసిన ఆర్డీటీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు రంగనాథ్ నాయక్ తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు. దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో అపూర్వ సేవలు అందించిన ఆర్‌డీటీ సంస్థపై విదేశీ విరాళాల చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) పునరుద్ధరించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆర్‌డీటీ సంస్థ మారుమూల గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించిందన్నారు. నిరుపేద ప్రజలకు అత్యధిక వైద్యాన్ని చేరువ చేసిందన్నారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎంతో సహాయం చేసిందన్నారు. ఆర్‌డీటీ సంస్థపై ఎలాంటి దుష్ప్రచారాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధి బృందం ద్వారా వినతి పంపించాలని లంబాడి హక్కుల సమితి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల నాయకులు రమణ నాయక్, గోనేనాయక్ పాల్గొన్నారు.

ధోబిఘూటు పునర్నిర్మించి రజకులను ఆదుకోండి

విశాలాంధ్ర-తనకల్లు : దోబీఘాట్‌ను పునర్నిర్మించి రజకులను ఆదుకొని వలసలను ఆపాలని రజకులు ఆవేదన వ్యక్తం చేశారు. దోబిఘాట్‌కు సంబంధించి రెండు బోర్లు ఉండగా ఒక బోరులో మాత్రమే నీరు అరకొరగా వస్తుందని నీటి తొట్టె కూడా శిథిలం కావడంతో నీరంతా మడుగులా తయారై పాచిపట్టి దుర్వాసన వచ్చి అనారోగ్యం పాలు కావాల్సి వస్తోందని, నీటి తొట్టితో పాటు బోరును మరమ్మత్ చేసి రజక కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎగువింద్ల నారాయణ, నాగలక్ష్మితో పాటు మండలంలోని రజక వృత్తిదారులు పాల్గొన్నారు.

1న ఉచిత బాస్కెట్‌బాల్ వేసవి శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మాంబా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 1వ తేదీ, గురువారం నుండి నెల రోజులపాటు స్థానిక కాలేజీ గ్రౌండ్ బాస్కెట్‌బాల్ క్రీడా మైదానంలో వేసవి శిక్షణ శిబిరం ఉచితంగా నిర్వహించబడునని సోమవారం ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ శిబిరం ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఉంటుందని, జిల్లా క్రీడా సాధికారక సంస్థ, ఆత్మీయ ట్రస్ట్ సౌజన్యంతో జరిగే ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9030944717, 9391710032ను సంప్రదించాలని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 29, ఏప్రిల్ 2025

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ అమలలో భాగంగా పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 231అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ ఓ డి ఎస్ నెలవారీ కార్యాచరణ ప్రణాళిక నివేదికలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి నెలాఖరు నాటికి 100శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులు ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. రెవెన్యూ, సర్వే ,పోలీస్, పంచాయత్ రాజ్, ఏపిఎస్‌పిడిసిఎల్ విభాగాలు అత్యధిక గ్రీవెన్స్‌బిపెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు వారిచ్చిన హామీలు ఎన్ని పూర్తి చేసాము. సాధ్యమైతే జిల్లా పరిధిలో సమస్యను పరిష్కరించండి లేకపోతే రిమార్క్‌లను ప్రస్తావించి నివేదికను సమర్పించండి. ప్రతి శుక్రవారం జిల్లా ప్రణాళిక అధికారి, మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల హెచ్ఓడిలుతో, వివిధ శాఖలకు సంబంధించిన నెలసరి ప్రగతి నివేదికల పైన, పిజిఆర్ఎస్‌లో వచ్చిన వినితలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాలు నిర్వహించి. సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు రివ్వు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలోని జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికడతాం..

విశాలాంధ్ర- పెనుకొండ : 18 సంవత్సరాలు నిండని వారికి పెళ్లి చేయటం నేరమని, బాల్య వివాహాలను ఐక్యంగా అరికడదామని సమతా గ్రామీణ విద్య, అభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సమతా గ్రామీణ విద్య, అభివృద్ధి సంస్థ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా ఆపే కార్యక్రమం ద్వారా జిల్లాలో 63మంది బాలురు 10మంది బాలికలను, అన్నమయ్య జిల్లాలో 19మంది బాలులు 13మంది బాలలు, ఆరుగురు బాలికలను గుర్తించి వారి వివరాలను సేకరించి ప్రభుత్వా ధికారులకు తెలియజేశామన్నారు. బాల కార్మికుల రిస్క్ నిర్వహించి సత్యసాయి జిల్లాలో 78 మంది అన్నమయ్య జిల్లాలో 15 మందిని గుర్తించి ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశామని తెలిపారు. బాల్య వివాహాలు సత్యసాయి జిల్లాలో 366 అలాగే అన్నమయ్య జిల్లాలో 377,18 సంవత్స రాలలోపు చదువుకుంటున్న చదువు మానేసిన బాలికల తల్లిదండ్రులను గుర్తించి వారి నుండి తమ బాలికలకు 18 సంవత్స రాలు నిండే వరకు వివాహాలు చేయమని అంగీకర పత్రం తీసుకొని బాల్య వివాహాలను నివారించడం జరిగిందని తెలిపారు. వచ్చే అక్షయ తృతీయ సంవత్సరానికి ఎక్కువగా పెళ్లిళ్లజరుగుతా యని వాటి నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిం చామని, జిల్లాలో మొత్తం 35370 మందితో ప్రతిజ్ఞలను బాల్య వివాహా లకు వ్యతిరేకంగా చేయించడం జరిగిందని, అలాగే అన్నమ య్య జిల్లాలో 35,167మందితో రెండు జిల్లాల్లో కలిపి 70537మందితో ప్రతిజ్ఞలను బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ బాల్య వివాహాల వలన జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేయడానికి పోస్టర్లను విడుదల చేశారు. వెంకటేశులు, గోపాల్ రెడ్డి, చాంద్ బాషా, శివ ప్రసాద్ స్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైందని ఈకార్య క్రమం ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు సెలవులు మినహాయించి ప్రతి రోజు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ప్రతి రోజు పుస్తక పఠనం,కథలు, కథనాలు, క్యారం బోర్డు, చెస్, వ్యాసాలు, ఇండోర్ గేమ్స్, తదితర విద్యార్థులకు సంబంధించిన విజ్ఞానం అందించేందుకు సహాయపడు కార్యక్రమం చేపడతామని కాబట్టి స్థానిక విద్యార్థినీ, విద్యార్థులు, పెద్దలు సలహాదారులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని శాఖా గ్రంథాలయాధికారి జి.కృష్ణ తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని సింగానహళ్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను బొమ్మనహాళ్ ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించి సోమవారం వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సింగానహళ్లి గ్రామానికి చెందిన వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.3050 లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో జూదాలకు అలవాటు పడి తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దండని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు తమ గ్రామాలలో జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామానికి చెందిన డ్రైవర్ అంజనికుమార్ ఒరిస్సాలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికి పరిమితమై వైద్య ఖర్చులకు లేని సమయంలో విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగలగుడ్డం దాసరి వెంకటరమణ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశు , ప్రభాకర్,దానియల్,జయకృష్ణ, గంగాధర్,మల్లికార్జున,పెద్దన్న, సుధాకర్,చిన్న ఎర్రన్న, సాలప్ప, నాగముని, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గుర్తింపు కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: టీడీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని మాజీ సర్పంచ్ తిప్పేస్వామి అన్నారు. సోమవారం హరే సముద్రం గ్రామంలో తెదేపా సభ్యత్వం పొందిన వారికి గుర్తింపు కార్డులను ఆయన పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు తెదేపాకు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని గ్రంథాలయం యందుసోమవారం గ్రంథాలయ అధికారిని రాధా రాణి,ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఇలాంటి సమ్మర్ క్యాంపులు గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సమ్మర్ క్యాంపు వలనచాలా మంది విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగకరమని తెలియజేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గ్రంథాలయాల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని అలాగే రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కూడా రాష్ట్రంలోని గ్రంథాలయల పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారని తెలియజేశారు..

మాజీ మంత్రికి అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ పరిధిలోని రొద్దం మండలానికి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ని వారి కార్యాలయం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పొలిటికల్ అడ్వైజరీ కమిటీలు సభ్యులుగా ఎంపిక అయిన సందర్భంగా పూలమాలలు దృశ్యాలవాతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు రొద్దం మండలానికి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు మాజీ మండల కన్వీనర్ మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ తో పాటు మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ గ్రంథాలయ అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఉరవకొండలో సోమవారం వేసవి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి జూన్ 6వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు ఉదయం 8గంటల నుండి 11 గంటలవరకు తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ తరగతులలో ముఖ్యం గా విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధి పెంపొందించేందుకు కథలు చదవడం, రాయడం, పుస్తకాలు చదవడం, విలువలు విద్య, స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్, పెయింటింగ్ పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, చెస్, జికె, యోగ మొదలైన అంశాలను నేర్పిస్తారని ఆయన అన్నారు. రిసోర్స్ పర్సన్ నవీన్ విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తారు అన్నారు. ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఈ శిక్షణ తరగతులకు పంపాలని తెలిపారు.

నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో జిల్లా ఉపవిద్యా శాఖకార్యాలయంలో క్యాంప్ క్లర్కు సోనీకి వినతి పత్రం ఇచ్చిన. పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బాబావలి జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి భగత్ మరియు నాయకులు అనిల్,తజంబుల్, బాబావలిలు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆదివారం చిప్పిగిరి లక్ష్మీనారాయణ హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిన విషయమే కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం హత్యకు గురైనారు ఈ విషయం షర్మిలమ్మకు చెప్పడం జరిగింది. మీరు అక్కడికి వెళ్లి పరమర్శించిలని చెప్పడంతో అలాగే లక్ష్మీనారాయణకు నాకు ఉన్న సన్నిహితంతో కాంగ్రెస్ పార్టీకి లక్ష్మీనారాయణ లేనిలోటు తీరనిదన్నారు. ఈ హత్య ఎవరు చేసినారు ఎవరు చేయించినారో వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పోలీస్ వారు నిక్షిప్తపాతంగా విచారించి వారిని అరెస్టు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.మహేంద్ర, నాయకులు రామచంద్ర, నరసన్న ,మస్తాన్ ,కిష్టప్ప , ఆలం నవాజ్, తదితరులున్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జే .ప్రకాష్ మాదిగ పరామర్శ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జే. ప్రకాష్ మాదిగ గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ నిన్నటి దినం లక్ష్మీనారాయణను అతి క్రూరంగా టిప్పర్‌తో గుద్ది మరణఆయుధాలతో నరికి చంపడం ఎమ్మార్పీఎస్‌గా తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. హత్యలకు హత్యలు పరిష్కారం కాదు అని అన్నారు. గుంతకల్ నుండి చిప్పిగిరి వెళ్తుంటే టిప్పర్ తో గుద్ది నరికి చంపడాన్ని ఇది ప్రీ ప్లాన్ మర్డర్‌గా అనిపిస్తుందని ఇందుకు కారణమైన వారిని శిక్షించాలని వారి కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు ఉన్నాయని గతంలో కర్నూలు జిల్లా ఎస్పీనీ కూడా కలిసాం అప్పుడు ఎస్కార్ట్ ఇచ్చినారు. ఈ మధ్యకాలంలో డిఎస్పి వెంకట్రామయ్య వచ్చినప్పుడు నుండి ఎస్కార్ట్ తీసివేసినాడు ఈ విషయమై కర్నూలు ఎస్పీని మరీ కలిసేటప్పుడు కూడా డీఎస్పీ వెంకట్రామయ్య అక్కడ ఉన్నాడు కొన్ని సంవత్సరాలుగా ఎస్కార్ట్ ఉండకూడదు అని డిఎస్పి అన్నారు. ఆయనకు వచ్చిన నష్టమేం లేదు దీన్ని అడ్డుపెట్టుకొని పంచాయతీలు చేస్తున్నాడుని ఎస్కార్ట్ ఇచ్చేది లేదు అని చెప్పడం జరిగింది. డి.ఎస్.పి స్టేట్మెంట్ తీసుకొని ఎస్కార్ట్ ను కర్నూల్ ఎస్పి తీసివేశారు.అప్పటినుండి లక్ష్మీనారాయణపైనే దృష్టి పెట్టి ఆయన్ను హతమార్చాలని అనుకున్నారు. ఈహత్యకు ఎవరైతే ముఖ్యమైన వాళ్లను కారణమైనారో వారిని అరెస్టు చేయాలని అలాగే కిరాయి హంతకులను పట్టుకోవాలని అన్నారు. మా నాయకుడిని కోల్పోయాం కాబట్టి డీఎస్పీ వెంకట్రామయ్యను సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ గా మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డోన్ కిష్టన్న, రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామి దాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా అధ్యక్షులు రాజు, నాయకులు చెన్నప్ప, సురేష్ జయరాం తదితరులు ఉన్నారు.

అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలి

విశాలాంధ్ర-అనంతపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీదారులకు సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా

అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 445 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని అర్జీదారులకు సూచించారు. ఆ స్లిప్పుల ద్వారానే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణ కుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన ఎర్రిస్వామి

విశాలాంధ్ర- ఉరవకొండ: ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి దాత ఎర్రి స్వామి మహిళా ప్రాణాలను కాపాడాడు అనంతపురం పట్టణానికి చెందిన ఓమహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ పట్టణంలో ఓ ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లగా వైద్యులు పరీక్షించి అత్యంత అరుదైన ఏబి నెగిటివ్ రక్తం ఎక్కించాలని తెలపగా కుటుంబ సభ్యులు జిల్లాలో ఉన్న రక్త నిధులు మరియు బయట ఎన్ని ప్రయత్నాలు చేసినా దొరకకపోవడంతో ఈ విషయాన్ని ఉరవకొండ పట్టణానికి చెందిన ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులకు తెలియజేయగా ఏబి నెగిటివ్ రక్తం కలిగిన ఉరవకొండ పట్టణానికి చెందిన ఎర్రిస్వామి ఉన్నారని తెలిసి సోమవారం హుటాహుటిన అనంతపురం రక్త వీధికి పంపి రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా మహిళా కుటుంబ సభ్యులు దాత ఎర్రి స్వామికి మరియు ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉన్న గ్రంథాలయంలో సోమవారం నుండి వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు జయరాం, ఆంజనేయులు, నాగరాజు, కొత్త రాయుడు చేతుల మీదుగా సరస్వతి దేవి పటమునకు పూలమాలు వేశారు. విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు వినయ్ కుమార్, రాజేష్, తరుణ్ సాయి రామ్, గ్రంథాలయ అధికారి మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాల అధికారి మధుసూదన్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పిల్లలకు డ్రాయింగ్ వేయించడం జరిగినది మరియు పుస్తకములు చదివించడం అలాగే ఉపాధ్యాయులచే కథలు చెప్పించడం జరిగిందని మధుసూదన్ తెలిపారు.

చేతిరాత నేర్చుకో.. తలరాత మార్చుకో

విశాలాంధ్ర-తాడిపత్రి: అందమైన చేతిరాతతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సాధన కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ చావ్వాల రాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధన కోచింగ్ సెంటర్లో గత పది రోజులుగా చేతిరాత శిక్షణ తరగతులు నిర్వహించమన్నారు. చేతిరాత శిక్షణ తరగతుల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం రోజున ప్రశంసా పత్రాలను సాధన కోచింగ్ సెంటర్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చేతిరాత నిపుణులు కాంబోజు శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఉచిత శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-గుంతకల్లు: నేడు రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన గ్రంథాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు లో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయంలో కూడా ఘనంగా శిక్షణ శిబిరాలు ప్రారంభమైనవి. ఈ ప్రారంభ కార్యక్రమానికి గుంతకల్లు గ్రంథాలయాధికారి పి కమ్మన్న అధ్యక్షత వహించరు. ముఖ్య అతిథిగా గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ కళ్యాణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి కమ్మన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంథాలయాలలో వేసవి శిక్షణ శిబిరాలలో భాగంగా గుంతకల్లు శాఖా గ్రంథాలయంలో కూడా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్రలేఖనము, తెలుగు చదువుట రాయించుట,గణితంలో మెలకువలు మొదలగు వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. వెంకటేశ్వరరావు మార్లడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరాలను పిల్లకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఎం.హేమలత గ్రంథాలయంధికారిణి, సిబ్బంది సి.రాము, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : శాఖగ్రంథాలయం బొమ్మనహాల్‌లో సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాల్లో భాగంగా సోమవారం గ్రంథాలయ అధికారి బాబా ప్రసాద్ సరస్వతి దేవి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈఓఆర్డీ దాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పుస్తకంపై బాల దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించడం, అక్షర జ్ఞానం పెంపొందించుకోవడం సమాజంలో పిల్లల పాత్ర గురించి వివరించడం జరిగింది అలాగే ఉపాధ్యాయుడు బసవరాజు గారిచే స్పోకెన్ ఇంగ్లీష్ మరియు వేదిక్ మాథ్స్,కథలు చెప్పించడం కథల పుస్తకాలు చదివించడం వారిలోని సృజనాత్మక పెంపొందించేలా డ్రాయింగ్, డాన్స్, చెస్, యోగ ఆటలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఏ. బాబా ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ప్రతిరోజు శాఖా గ్రంథాలయం బొమ్మనహాల్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిటి స్కూల్ నందు 8ఏఎం నుండి 11ఏఎం వరకునిర్వహిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు 62మంది పాల్గొన్నారు.

పాలిసెట్ కోచింగ్ తరగతులు విజయవంతం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజ్‌లో 29 రోజులు పాటు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ తరగతులు నిర్వహించారు. సోమవారం స్థానిక సిద్ధార్థ కాలేజీలో ఉచిత పాలీసెట్ కోచింగ్ తరగతుల కార్యక్రమంనీకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ అంటే కేవలం ఉద్యమాలే ధర్నాలే కాకుండా ఇలాంటి సేవ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కోచింగ్ అకాడమీషన్ ఇచ్చిన ప్రభాకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా ఈ కోచింగ్ కి సహకరించిన ప్రతి ఒక్కరుకు ధన్యవాదాలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, నగర సహాయ కార్యదర్శి వంశీ, నగర ఉపాధ్యక్షులు వసీంఖాన్, ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎస్ఎల్ఏపీ సంస్థ చేయూత

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల సోమవారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పరిగి మండల్ సి కొ కొడిగేపల్లి ఎస్ ఎల్ ఏపీ కంపెనీ సెక్రటరీ సురేష్ రెడ్డి, పాఠశాలకు కంప్యూటర్లు కుర్చీలు మంచాలు బెడ్లు డెస్కు, ఫ్రిజ్ , యుపిఎస్ బ్యాటరీలు, అవసరమైన సామాగ్రి నిఉచితంగా విరాళంగా అందజేసి, విద్యార్థులు విద్యాభివృద్ధికి తన వంతు తోడ్పాటుకు పాఠశాల అభివృద్ధికి వసతులు మెరుగుదలకు తన వంతు చేయూతఅందించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సిబ్బంది ఎస్ఎల్ఏపి సంస్థ మరి సురేష్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

కథనాలు నిజమని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

విశాలాంధ్ర - హిందూపురం: స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణపై ఈలపైన పత్రికలలో తప్పుడు కథనాలు రాశారని, సాక్షాలు లేని రాతలు ఎవరు నమ్మరని, ఆ కథనాలు నిజమని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని, విలేకరులు పార్టీ కార్యకర్తలాగా కాకుండా పాత్రికేయుడిగా వార్తలు రాయలని హిందూపురం ప్రెస్ క్లబ్‌లో టిడిపి నాయకులు సోమవారం తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వంలో చాలా ప్రభుత్వ కార్యాలయల్లో వసూళ్లకు పాల్పడ్డారని, అలాంటి వస్తువులు ఇప్పుడు నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. వైసిపి ప్రభుత్వం జయమంగళి, పెన్నా నదుల నుంచి వందల లారీల ఇసుకను కర్ణాటకకు తరలించినప్పుడు సాక్షి పత్రిక ఏమి చేసిందని వారు ప్రశ్నించారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధి లోని లేపాక్షి మండలం తిలక్ నగర్ కాలనీలో సీఐ.జనార్దన్, ఎస్సైతోపాటు పోలీసుసిబ్బంది సోమవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు, ఇళ్లను రౌడీ షీటర్ ఇళ్లను, ట్రబుల్ మాంగర్స్ ఇళ్లను అక్రమం మద్యం అమ్మే నివాసాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ. జనార్దన్ సూచించారు.

ప్రజల సమస్యలపై ముఖాముఖి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ నందు 16వ వార్డు నందు వజ్రాల పేట సోమవారం టీడీపీ నాయకులు వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలు వారికి కావలసిన అవసరాలు వారికి కావలసిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డు నందు డ్రైనేజ్ సమస్య సిసి రోడ్డు, కరెంటు స్తంభాలను మార్చడం డ్రైనేజ్ సమస్యతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎగువ ప్రాంతాల వారికి నీటి సమస్య ఉందని నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సమస్యలన్నీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీలు ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, రమణమ్మ, బాబుల్ రెడ్డి, త్రివేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి అంబేద్కర్ విగ్రహ నిర్మాణము కొరకు స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. యాడికి మండల కేంద్రంలోని అంబే ద్కర్ కాలనీ ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం ఏర్పాటు కొరకు ప్రధాన కూడలిలో ఉన్న గాంధీ విగ్రహం పక్కన స్థలం కేటాయిం చాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందు అనురాధ, పందు శ్రీరాములు, గండికోట లక్ష్మణ్, నరసింహులు, కుళ్లాయప్ప, శ్రీనివాసులు, రాజు,రామాంజి, నాగార్జున, ఆనంద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల అర్బన్ సెక్టార్ వెంకటాపురం తండా అంగన్వాడి కేంద్రం నందు సూపర్వైజర్ పుష్ప లత ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు గర్భవతులు బాలింతలు ఏడు నెలలు నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పోషకాహారం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి సహాయకురాలు మంజుల గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.